




పెరిగిన 'రాళ్లపాడు' నీటి మట్టం

ప్రజాశక్తి - లింగసముద్రం

తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు రాళ్లపాడు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండే దిశకు చేరింది. శనివారం సాయంత్రం ప్రాజెక్టు నీటిమట్టం 19.4 అడుగులకు చేరింది. ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతం నుండి నీటి ప్రవాహం ఉండ ంండంతో నీటిమట్టం క్రమేపి పెరుగు తుందని ప్రాజెక్టు డి ఈ వెంకటేశ్వర్లు చెప్పారు. ప్రాజెక్టు లోనికి 800 క్యూసెక్కులు నీరు వస్తుందని తెలిపారు.



రాళ్లపాడు ప్రాజెక్టుకు చేరిన నీరు

దూసుకొస్తున్న "మొంథా" తుపాన్..!

బంగాళఖాతంలో ఎర్పడ్డ అల్పపీడనం తీవ్ర తుపాన్‌గా మారి నెల్లూరు వైపు దూసుకొస్తున్నట్లు విశాఖపట్నంలోని వాతావరణ శాఖ తెలియజేసింది..రేపటి నుంచి నాలుగు రోజులు పాటు తీవ్ర వర్షాలతోపాటు, భారీగా గాలులు వీస్తాయని తెలియజేశారు..తీవ్ర తుపాన్‌కు ప్రభుత్వం "మొంథా"గా నామకరణం చేసింది.. తుపాన్ నేపథ్యంలో కలెక్టర్ హిమాన్షుశుక్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేశారు..ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు..తుపాన్ నేపథ్యంలో ఈనెల 28, 29 విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని వాతావరణశాఖ సూచించింది. కలెక్టర్ ఏలాంటి నిర్ణయమూ తీసుకోలేదు..సోమశిలలోని నాలుగు గేట్లు ఎత్తివేశారు..ఇన్‌ఫ్లో 60 వేల క్యూసెక్కులు వస్తుండగా, 62 వేల క్యూసెక్కులు పెన్నాకు వదులుతున్నారు.. కలెక్టర్ జిల్లాలో పర్యటించారు.

- తీరం వెంబడి రెడ్ అలెర్ట్
- నేటి నుంచి 29 వరకు భారీ వర్షాలు
- ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవాలి
- కలెక్టర్ అధికారులకు ఆదేశాలు
- ప్రత్యేక టీంలు ఏర్పాటు
- సోమశిలలో నాలుగు గేట్లు ఎత్తివేత
- 62 వేల క్యూసెక్కులు అవుట్ ప్లో



పెన్నాకు భారీగా వస్తున్న వరదనీరు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరుకు సమీపంలో బంగాళ ఖాతంలో ఉన్న అల్పపీడనం తీవ్ర తుపాన్‌గా మారినట్లు విశాఖపట్నంలోని వాతావరణశాఖ తెలిపింది. నెల్లూరు - కాకినాడకు మధ్య కేంద్రీకృతమైన ఈ తుపాన్‌కు ప్రభుత్వం "మొంథా"గా నామకరణం చేసింది. రేపటి నుంచి 29 వరకు భారీ నుంచి , అతిభారీ వర్షాలు, గంటకు 90-110 కిలో మీటర్ల గాలులు వీస్తాయని తెలిపింది. సముద్ర తీర ప్రాంత జిల్లాలకు రెడ్ అలెర్ట్ ప్రకటించింది. 28కి తుపాన్ తీరం దాటుతుందని సమాచారం. దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని విశాఖవాతావరణ శాఖ తెలియజేసింది. 27వ తేదీ ఉదయం నెల్లూరు వద్ద తీరాన్ని తాకే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అటు తరువాత కాకినాడ వద్ద తీరం దాటుతుందని తెలిపారు. దీని ప్రభావం జిల్లాలో ఏలాంటి ఇబ్బందులు తల్తెకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈనెల 28,29 తేదీల్లో జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని ప్రభుత్వానికి సూచించింది. కలెక్టర్ ఇప్పటికే రెండు రోజులు సెలవులు ప్రకటించడంతో ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది..

అప్రమత్తంగా ఉండండి-కలెక్టర్

జిల్లాకు తీవ్ర తుపాన్ నేపథ్యంలో కలెక్టర్ హిమాన్షుశుక్లా అధికారులను అప్రమత్తం చేశారు. శనివారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా , ప్రాణ, పశు, నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌డిఒ, తహశీల్దారులు, మున్సిపల్, ఆరోగ్య, విద్యుత్, ఇరిగేషన్, పిఆర్, విపత్తుల నిర్వహణ అధికారులు 24 గంటలు అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. చెరువులు, కాలువ, ప్రాజెక్టు వద్ద సిబ్బందిని ఉంచి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వారికి అవసరమైన సరుకులు, కిరోసిన్, మంచినీరు అందుబాటులో ఉంచు కుంటున్నారు. మత్స్యకారులు వేటకు వెళ్ల వద్దని కోరారు. పెద్ద పడవులు కృష్ణపట్నం పోర్టు, జువ్వలదిన్నె వద్ద నిలుపుకోవాలని మత్స్యశాఖ అధికారులు తెలిపారు. పూడిగుడెసెలు, పాత మిద్దెలు, మట్టి ఇళ్లలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు.. సోమశిల ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీసు అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. తుపాన్ పరిస్థితులు ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండాలని అవసరమైన నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఎవరూ సెవులు పెట్టవద్దని, ప్రజలను సురక్షత ప్రాంతాలకు తరలించి, అవసరమైన భోజన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం సిఎంతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. తుపాన్ పరిస్థితులను సమీక్షించారు.



కోవూరు ప్రాంతంలో ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి పర్యటన

సోమశిల 4 గేట్లు ఎత్తివేత..!

సోమశిల ప్రాజెక్టులోకి బయట నుంచి నీరు భారీగా వస్తుండడంతో శనివారం సాయంత్రానికి 60వేల క్యూసెక్కులు నీరు వస్తుండగా, 62 వేల క్యూసెక్కుల నీరు కిందకు విడుదల చేస్తున్నారు. ఏయే ప్రాంతాల్లో పంట పొలాలు ఎంతమేర నీటమునిగాయో క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు అందించాలని సూచించారు. కోవూరు ప్రాంతంలో స్థానిక ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పర్యటించారు. రైతులు, ప్రజలతో మాట్లాడారు. పొర్లుకట్టలను పటిష్ట పరచాలని, ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ ఆదేశాలతో మాజీ మున్సిపల్ ఛైర్మన్ టి. అనురాధ పర్యటించారు. ప్రజలను అప్రమత్తం చేశారు. కలెక్టర్ హిమన్షుశుక్లా కోవూరు ప్రాంతంలో పర్యటించారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

పోలింగ్ కేంద్రాల్లో మెరుగైన వసతులు : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు

ఓటర్లు సజావుగా ఓటు హక్కు వినియోగించు కునేందుకు అనుకులంగా పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల సూచించారు. శనివారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6 లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6 లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించేందుకు వారి మరణ ధ్రువీకరణ పత్రాలను పొందే విధంగా వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. పోలింగ్ బూత్ ల మార్పు గురించి అభ్యంతరాలుంటే రాజకీయ పార్టీలు ముందస్తుగా తెలపాలన్నారు. డి ఆర్ ఓ విజయ్ కుమార్, టిడిపి - రసూల్, వైసిపి - వెంకట శేషయ్య, బీఎస్పీ- శ్రీరామ్, బి జె పి- శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మాల్యాద్రి లక్ష్మీనసింహస్వామి దేవాలయంలో చేపట్టనున్న అభివద్ధి పనులకు రూ. 9,78,11,426 నిధులు మంజూరైనట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎస్. చం ద్రశేఖర్ తెలిపారు. కొండపైన రిటైనింగ్ గోడ నిర్మాణానికి రూ.5,74,82000, డార్మటరీ హాలు నిర్మాణ పనులకు రూ.2,55,00000, కొండపైన రిటైనింగ్ గోడ బ్యాలెన్స్ పనులకు రూ.820,077, కొండ కింద డిప్యూటీ కమీషనర్ ఆఫీన్ బిల్డింగ్ ఇంప్రూమెంట్ పనులకు రూ.8,08515, కొండపైన కేశఖండనశాల పక్కన ఉన్న మహిళలు టాయ్ లెట్లు మరియు పురుషుల మరుగుదొడ్డు అభివద్ధి పనులకు 806886 అన్నదాన సత్రం పక్కన మరుగుదొడ్ల నిర్మాణ పనులకు రూ.7.01,727. కొండపైన అన్నదానం పక్కన ఆడ్సిసిటైనింగ్ గోడ బ్యాలెన్ నిర్మాణ పనులకు రూ.780,000 అన్నదానం పక్కన నూతనంగా మరుగుదొడ్డు పనులకు రూ.రూ.7,89,609, అన్నదానం పక్కన నూతనంగా మరుగుదొడ్లు పనులకు రూ. 7,05,440, కొండకింద ఉన్న షాపులు అభివది పనులకు 64,09,285, కొండ కింద ప్రహరీ గోడ నిర్మాణ పనులుకు రూ.37,87,867 నిధులు మంజూరయినట్లు తెలిపారు. ఆ పనులకు టెండర్లు పూర్తికాగానే నిర్మాణ పనులు చేపటనున్నట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ చద్రశేఖర్ తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

ర్యాలీని జయప్రదం చేయండి : పర్వతరెడ్డి

ప్రజాశక్తి- నెల్లూరు అర్బన్ : ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 28న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ర్యాలీకి సంబంధించి నెల్లూరులో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రాంజీనగర్‌లోని వైసిపి సిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మెడికల్ కళాశాల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టనున్న నిరసన పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వైసిపి సిటీ ఇన్‌ఛార్జి, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు నియోజకవర్గ పరిశీలకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, వైయస్సార్సీపి రష్ట కార్యదర్శి పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు ఉమా మహేష్, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు హంజా హుసని, జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జై కష్ణారెడ్డి ఉన్నారు.

వైసిపి మహిళా అధ్యక్షురాలుగా సుందరమ్మ

ప్రజాశక్తి - ఉలవపాడు : మండలంలోని కరేడు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పందలపు సుందరమ్మ వైసిపి ఉలవపాడు మండల మహిళా అధ్యక్షురాలుగా నియమితుల య్యారు. ఈ మేరకు మండల కన్వీనర్ పోతురాజు తెలిపారు. ఈసందర్భంగా మాజీ ఎంఎల్ఎ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధు సూదన్ యాదవ్ నియోజకవర్గ ,మండల నాయకులకు ఆమె కతజ్ఞతలు తెలిపారు. సుందరమ్మకు వైసిపి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి, 139 బిసి కులాల జెఎసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు అభినందనలు తెలిపారు.



పి సుందరమ్మ

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - లింగసముద్రం

ఈనెల 26 నుంచి 29 వరకు తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్పిన నేపథ్యంలో మండలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ఎం.కోటేశ్వరరావు చెప్పారు. శుక్రవారం అయినా కార్యాలయంలో అధికారులకు సిబ్బందికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అందరూ అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. నాలుగు రోజులపాటు ప్రయాణాలు గానీ,ఏమైనా ఇతర పనులు గాని ఉంటే వాయిదా వేసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో ఇబ్బందికర పరిస్తితులు ఉన్నప్పుడు సమాచారం తెలియజేయాలని ప్రజలకు సూచించారు.



ఎం కోటేశ్వరరావు, తహశీల్దార్

'మాలకొండ' ఆదాయం రూ. 5.66 లక్షలు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుంచి రూ.5,66,180 ఆదాయ లబించినట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ ఎస్. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలి పారు. వివిధ కార్యక్రమాల ద్వారా ఆ ఆదాయం సమకూరినట్లు ఆయన వెల్లడించారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు

రాజ్యాంగపరంగా చట్టసభల్లో ఆమోదించిన చట్టం జిఒ ఎంఎస్ నెంబర్ 114 ను అమలు జరపాలని కాంట్రాక్ట లెక్చరర్ అసోసియోషన్ అసోసియేట్ ప్రసిడెంట్ బొప్పరాజు వెంకట కాశీరత్నం కోరారు. కాంట్రాక్టు లెక్చరర్ల సమస్యల పరిష్కరం కోరుతూ రాష్ట్ర సదస్సు ఈనెల 26 ఆది వారం విజయవాడ రాఘవయ్య పార్క్ ఎదురుగా వున్న బాలోత్సవ భవన్‌లో ఏర్పాటు చేశారని తెలిపారు.

పోలీస్ వ్యవస్థ బలోపేతం కావాలి : ఎస్‌పి

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లాలో న్యాయ వ్యవస్థకు సహాయపడే పోలీసు విభాగం యొక్క సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఎస్‌పి డాక్టర్ అజిత వేజెండ్ల సూచించారు. శనివారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టు కానిస్టేబుల్స్, డిఎస్ పి, పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టు కానిస్టేబుల్‌ల విధులు, ముఖ్యమైన కేసులో అభియోగ పత్రాలు దాఖలు, సీసీ నెంబర్ల, సమన్స్, వారెంట్‌ల అమలు, న్యాయస్థానాలకు హాజరవ్వడం, మరింత సమర్థవంతంగా కోర్టు విధులు నిర్వహించడానికి అవ సరమైన మార్గనిర్దేశం చేశారు ప్రతి కేసుకు సంబంధించిన పత్రాలు, సాక్ష్యాలు సమయానికి కోర్టులకు చేరేలా క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. జిల్లాలోని ముఖ్యమైన కేసుల్లో అభియోగ పత్రాలు సమయానికి దాఖలు చేయడం అత్యంత ముఖ్యమని, సీసీ నంబర్ల తీసుకోవడంపైన కూడా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.కోర్టు సమన్స్, బెయిలబుల్ వారెంట్ల అమలు విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా, కోర్టు ఆదేశాల ప్రకారం తక్షణ చర్యలు తీ సు కో వా ల ని కోరారు.సమన్స్, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని, వాటి అమలుపై రిపోర్టులు సమర్పించాలని ఆదేశించారు.అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) సి హెచ్.సౌజన్య, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, మహిళా స్టేషన్ డిఎస్‌పిలు, డిసిఆర్ బి సిఐ, పిసి ఆర్ సిఐలు, కోర్టు లైజన్ ఎస్ ఐలు, కోర్టు కానిస్టేబుల్స్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌పి అజిత వేజండ్ల

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ సరికాదు

ప్రజాశక్తి-కందుకూరు

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం కందుకూరు పట్టణంలోని 10వ వార్డులో జరిగింది. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో పట్టణం లోని 10వ వార్డు లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఆ వార్డు లోని ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వారి నుంచి సంతకాలు సేకరించారు. 10 వ వార్డ్ అధ్యక్షులుగా సయ్యద్ తాహిర్‌ను ఎన్నుకోవడం జరిగింది. పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి, కూరపాటి వెంకట్రామిరెడ్డి,తల్లపనేని గోపి,షేక్ రహీం, దేవిశెట్టి రాజేష్, కానాల శివప్రసాద్, శ్రీరామ కుమారస్వామి,జిల్లెళ్ళమూడి కోటేశ్వరరావు, మల్లిబోయిన శివకష్ణ,షేక్ ఉస్మాన్, ఖాదర్బాషా, తమీమ్, నజీర్, ఖాజా హుస్సేన్, కొండేటి కరుణాకర్, సుభాని ఉన్నారు.



గంజాయి పట్టివేత

ప్రజాశక్తి -నెల్లూరు

ఒడిశ్శా నుంచి గంజాయి అక్రమ రవాణా చేస్తున్న షేక్ మా బాషా, బైరిపొగు శ్రీను అను ఇద్దరి వ్యక్తులను సంతపేట పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న 6కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శనివారం సంతపేట పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ వై వి సోమయ్య నిందితుల అరెస్టుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. పక్కా సమాచారం తో రైల్వే స్టేషన్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్ల తెలిపారు వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్న సంతపేట సిఐ ని, వారి సిబ్బంది ఎస్ ఐ, ఏఎస్ ఐ హెడ్ కానిస్టేబుల్స్ సుబ్బారావు, ప్రసాద్, తదితరులును అభినందించారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

పోలీస్ అవుట్ పోస్టుకు శంకుస్థాపన

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మండలంలోని మాలకొండలో మహఅన్నదాన సత్రం సమీపంలో నిర్మించనున్న పోలీస్‌అవుట్ పోస్టుకు ఆలయ డిసి చంద్రశేఖర్ ఎస్ఐ మరిదినాయుడుతో కలిసి శనివారం భూమిపూజ చేశారు. ఎస్ఐ మరిదినాయుడు మాట్లాడుతూ పోలీస్‌ఆవుట్పస్టు ఏర్పాటుకు దాత నిధులు మంజూరుచేయడం అభినందనీయమని తెలిపారు. అనంతరం ఎస్ఐ మరినాయుడును ఆలయ డిసి చంద్రశేఖర్‌సత్కరించారు. మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, న్యాయవాది ప్రగడ శ్రీనివాసులు పాల్గొన్నారు.



అవుట్ పోస్టు పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న

నేటి నుంచి 'టిఆర్ఆర్'లో ప్రవేశాలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ కోర్సుల్లో మిగిలి పోయిన సీట్లకు మూడో విడత డిగ్రీ ప్రవేశాలు ప్రారంభమైనవని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ తెలిపారు. దీనికి సంభంధిన షెడ్యూల్ ను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. ఈ నెల 25 ,26 తేదీల్లో కళాశాలలో రిజిస్ట్రేషన్, 30వ తేదీ వెబ్ ఐచ్చికాల మార్పు, నవంబర్ 1న సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. సీట్లు పొందిన అభ్యర్థులు నవంబరు 4 లోపు కళాశాలలో చేరవలసి ఉంటుందని, డిగ్రీలో చేరదలచిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సరిఫికెట్లతో కళాశాలకు వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా

తైక్వాండో పోటీలకు క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలకు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈనెల 26,27 తేదీల్లో కడపజిల్లా లోని రైల్వే కోడూరులో జరిగే అండర్ 19 బాల బాలికల రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో పాల్గొంటారని ఆంధ్రప్రదేశ్ తైక్వాండో వైస్ ప్రెసిడెంట్ ,జిల్లా కార్యదర్శి మాస్టర్ ఎస్కే.అబ్దుల్ సలాం తెలియజేశారు.ఎంపిక అయిన క్రీడాకారులు బాలికల విభాగంలో ఎస్‌కె షంషుజామ, బి.లక్ష్మి అక్షర ,ఎస్కే.సమీహ వున్నారు. ఎంపిక అయిన క్రీడాకారులను కోచ్ పి.అఖిల్,జిల్లా తైక్వాండో అధ్యక్షులు ఉన్నం.వీర స్వామి,కార్యదర్శి అబ్దుల్ సలాం, జిల్లా తైక్వాండో సలహాదారులు గోనుగుంట వెంకటేశ్వర్లు(తిమోతి) సీనియర్ కోచ్ సలావుద్దీన్,ముఖేష్ సహచర శిక్షకులు అభినందించారు.



'ఆధార్' కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని పోకూరు వలేటివారిపాలెం హైస్కూల్లో ఏర్పాటు చేసిన స్పెషల్ ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడీ శంకర్రావు తెలిపారు, మండలంలోని వలేటివారిపాలెం, పోకూరు హైస్కూల్లోని స్పెషల్ ఆధార్ సేవలను శనివారం ఎంపీడీఓ శంకర్రావు తనిఖీ చేశారు. వలేటివారిపాలెం పోకూరు హైస్కూల్లో ఈ నెల 31వ తేదీ వరకూ స్పెషల్ ఆధార్ సేవా కేంద్రాలు నిర్వహిస్తునట్లు ఆయన తెలిపారు.



చెరువులకు జలకళ..!

వీక్షణం

ప్రజాశక్తి-నెల్లూరు : నైరుతి పవనాలు నిష్క్రమించి ఈశాన్య రుతుపవనాలు వచ్చాయి. దీంతో దక్షిణ కోస్తాలో వర్షాల ఆగమనం ప్రారంభమైంది.ఈ రుతుపవన కాలంలోనే ముఖ్యంగా జిల్లాలో భారీ వర్షాలు పడతాయి. ఆ నేపథ్యంలో గడిచిన వారం రోజుల నుంచి జిల్లాలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. చెరువులకు జలకళ సంతరించుకుంది. అదే సమయంలో వరద భయం ప్రజలను వెంటాడుతోంది. కోవూరు నియోజకవర్గంలో భారీ వర్షాలకు పంట పొలాలు నీటమునిగాయి. కందుకూరు ప్రాంతంలో వాగులు పొంగాయి.మరో పక్క మొంథా తుపాన్ హెచ్చరికలు ప్రజలను కలవరపెడుతోంది. దీనికితోడు డ్రైనేజీ కాలువలు వ్యర్థాలు తొలగించకపోవడం వల్ల మురుగు నీరు రహదారులపై పొంగి ప్రవహిస్తున్నాయి. దోమల ఉధృతి పెరిగింది. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. నూతన ఎస్‌పి అజిత వేజండ్ల వచ్చిన తర్వాత శాంతిభద్రతలపై ఫోకస్ పెట్టారు. అయినా అర్ధరాత్రి శివారు ప్రాంతాల్లో హత్యలు జరుగుతున్నాయి. దీంతో పోలీసులు గస్తీ పెంచారు. అల్లరి మూకల దాడులు, ఘర్షణలు తగ్గినప్పటికీ పేకాట, ఆరు బైట మద్యం సేవించడం వంటి చర్యలను కట్టడి చేసేందుకు పోలీసు చర్యలు మరింత కట్టుదిట్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు. మినీ బైపాస్ రోడ్డు, పూలే దంపతుల విగ్రహం సెంటర్ ప్రాంతం రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకు ప్రయివేట్ ట్రావెల్స్ కు చెందిన బస్సులు తమ ఇష్టానుసారంగా రోడ్డు మీద అడ్డదిడ్డంగా నిలిపివేయడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఈ ప్రాంతం నుంచి విజయమహల్ గేట్ మీదుగా గాంధీబొమ్మ సెంటర్‌కు , పొగతోట ప్రాంతానికి వెళ్లేందుకు వాహనదారులు అష్టకష్టాలు పడాల్సి వస్తుంది. ఎవరైనా ఆ సమయంలో ఆ ప్రాంతంలో ప్రయాణం చేయాలంటే పద్మవ్యూ హన్ని చేదించినట్లుగా బావించాల్సి ఉంటుంది. మెడికవర్ వైద్యశాల , చింతారెడ్డి పాళెం జంక్షన్ ప్రాంతంలో ప్రతి నిత్యం చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను రక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని స్థానిక ప్రజలు ఆందోళన చేసేందుకు ప్రజాసంఘాలతో కలిసి సన్నదం అవుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు జిల్లా అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు పరిశీలన


దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అనంతసాగరం
ఆచార్య ఎన్ జి రంగా విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తల బృందం భారీ వర్షాలకు దెబ్బతిన్న పాతదేవరాయపల్లి, పాతాళపల్లి, ఉప్పల పాడు గ్రామాల లోని పంట పొలా లను పరిశీలించారు. జిల్లాలో ఎడగారు సీజన్లో ఏప్రిల్ 15 నుంచి మే15 లోపల నారు పోసుకొని వరి పంటను సాగు చేసుకోవాలని, మే15 తర్వాత నారు పోసుకొని నాటిన పొలాలు ప్రస్తుతం వెన్ను మీద ఉన్నాయి. ఆ పొలాలు ప్రస్తుతం భారీ వర్షాలకు దెబ్బతిన్నాయన్నారు. శాస్త్రవేత్తల సూచనలుప్రకారం. ఎడగారు వరిపంట ఏప్రిల్ 15 నుంచి మే 15 లోపల నారు పోసు కోవాలి. ఒకవేళ ఆలస్యంగా వేసుకకోవలసి వచ్చినప్పుడు తక్కువ పంట కాలం కలిగిన రకాలైనఎన్ ఎల్ ఆర్ -34449,ఎంటియు -1010,ఎన్ఎల్ ఆర్ -3354,ఎన్ఎల్ ఆర్ -40024 గల రకాలను వేసుకోవాలన్నారు నేలకు వాలిన వరి పంటను 4 నుంచి 5 డబ్బులని కలిపి చిన్న కర్ర సహాయంతో వెన్నులను పైకి వచ్చే విధంగా కట్టినట్ల యితే వెన్నులకు మొలకలు రావు. లీటరు నీటికి 50 గ్రాముల ఉప్పు కలిపి ఆ ద్రావ ణాన్ని వరి వెన్నులపై పిచికారి చేసినట్ల యితే మొలకలు రాకుండా ఉంటాయి పొలంపై పనలు పడిపోతే ఎకరాకు 50కేజీలు ఉప్పును చల్లుకోవాలి .ముఖ్యంగా కె ఎన్ఎం 1638 అనే రకం కోత సమయం లో వర్షంపడితే వెన్నుల మీద గింజలు మొలకెత్తుతాయి .కనుక ఈ రకాన్ని ఎడగారు మే చివర వారం తర్వాత నారు పోయకూడదు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ నెల్లూరు డాక్టర్ జివిల్ శివజ్యోతి ,వ్యవసాయ వరి పరి శో ధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త ,నెల్లూరు డాక్టర్ యు వినీత, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి మధుసూదన్ వ్యవసాయ పరిశోధనస్థానం పొదలకూరు , సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సురేఖదేవి రైతులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి


మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి-కోవూరు
జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాల సూచనల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన కోవూరు మండలం పోతిరెడ్డి పాలెం పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, శానిటేషన్ వంటి అంశాలను సమీక్షించి సంబంధిత అధికారులతో చర్చించారు. గ్రామ పెద్దలతో మాట్లాడి పునరావాస కేంద్రాల పరిస్థితిపై వివరాలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా డుతూ"జిల్లాలో అక్టోబర్ 26, 27, 28 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ప్రతి పునరావాస కేంద్రంలో తాగునీరు, కరెంటు, ఆహారం, వైద్య సదుపాయాలు సిద్ధం చేయాలి. రేపు సాయంత్రానికి అన్ని సైక్లోన్ సెంటర్లలో సదుపాయాలు పూర్తి చేయాలి" అని సూచించారు. జిల్లాలోని 114 సైక్లోన్ సెంటర్ల వద్ద కూరగాయల మార్కెట్లు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భారీ వర్షాల సమయంలో అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, భద్రతా చర్యలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆర్డిఓ అనూష, జెడ్పి సీఈఓ మోహన్ రావు, తహశీల్దార్ సుబ్బయ్య, ఎంపీడీఓ శ్రీహరి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు పాల్గొన్నారు.

మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు

ప్రజాశక్తి-బిట్రగుంట: సముద్ర తీర ప్రాంతంలో నివసిస్తున్న మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని బోగోలు మండల తహశీల్దార్ సాన శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. వాతావరణ శాఖ గాలి వాన హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో బోగోలు మండలం, తాడిచెట్లపాలెం గ్రామంలోని శనివారం తనిఖీ చేసి అక్కడ మత్స్యకారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మొంథా తుపాను వస్తున్న తరుణంలో సముద్రతీర ప్రాంతంలోని మత్స్యకారులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చూస్తున్నామని తెలిపారు. తుపాను ప్రభావంతో ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చూసేందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సముద్ర తీర ప్రాంతంలోని లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేం దుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, మత్స్యకార ప్రజలు అధికారులతో సహకరిం చాలని, వారికి సూచించామన్నారు. తుపాను ప్రభావం తీవ్రత ఎక్కువగా ఉం టుందని హెచ్చరికలు జారీ అయినం దువలన, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ భరత్, ఆర్ఐ రామ్ కుమారి, విఆర్ఓ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిఎం ఇచ్చిన హామీలను అమలు చేయాలి
-ఏపీ చేనేత కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: గతంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు, చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కలిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక బాలాజీ నగర్ సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేతకు ఏడాదికి రూ.25 వేలు ఇవ్వాలని, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇవ్వాలన్నారు. సహకార సంఘాల ద్వారా చేనేతకు రావాల్సిన సుమారు రూ. 176 కోట్లు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు ఇవ్వాలన్నారు. చేనేత ఉత్పత్తుల పై జీఎస్టీని రద్దు చేసి, జీఎస్టీ రియంబర్స్మెంట్ ఇవ్వాలని కోరారు. ప్రతి కార్మికునికి మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని కేటాయించి, మగ్గం షెడ్డుతో కూడిన ఇంటిని ప్రభుత్వం నిర్మించివ్వాలని కోరారు. కార్మికులకు గతంలో ఇచ్చిన రుణాలను రద్దుచేసి, ఇంటి పట్టాలను కార్మికులకు ఇంటి పట్టాలు ఇవ్వాలన్నారు. గాంధీనగర్ లో అన్యాక్రాంతం అవుతున్న ఆప్కో స్థలంలో చేనేత అనుబంధ, చేనేత బజారుకు ఉపయోగించాలని కోరారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈనెల 28వ తేదీన హామీల సాధన కై జిల్లా కేంద్రం ఏడి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు పడవల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు


మాలే కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-దగదర్తి: ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ హార్ట్ స్ట్రోక్తో మరణించిన మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ కుటుంబీకులను దగదర్తి లోని వారి నివాసంలో వి పి ఆర్ దంపతులు, నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పరామర్శించారు. సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్గా పనిచేస్తూ ఆకస్మిక మరణం పాలైన మాలేపాటి సుబ్బానాయుడు మరణం పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యసాహసాలను అందించి మరణించిన వారి ఆత్మకు శాంతి కలిగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువకుడైన భానుచందర్ హఠాన్మరణం వారి కుటుంబ సభ్యులకు పార్టీకి తీరని లోటన్నారు.



ఉపాధ్యాయులకు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తిరుమలాపురం గిరిజన కాలనీ, దుంప వారి పల్లి పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి టి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలించారు. తిరుమలాపురం గిరిజన కాలనీ పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయి కంటే మిన్నగా ఉన్నవని ఉపాధ్యాయులు రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఉదయిని అభినందించారు. ప్రతి పాఠశాల లో విద్యార్థులకు తాగునీటి వసతి తప్పనిసరిగా ఉండాలని వర్షాలు పడుతున్నందున విద్యార్థులు బయటికి ఎక్కడికి వెళ్లకుండా చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కూలిపోయే స్థితిలో ఉన్న తరగతి భవనాల వద్దకు విద్యార్థులు వెళ్లకుండా చూసుకుంటూ అక్కడ రెడ్ రిబ్బన్, కంచ మొదలగు వాటితో చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనాన్ని తిరుమలాపురం గిరిజన కాలనీ పాఠశాలలో పరిశీలించి విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావిస్తూ ప్రతిరోజూ మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి శుచికరంగా భోజనము తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో దుంపవారిపల్లి ప్రధానోపాధ్యాయులు సాయి కిరణ్ పాల్గొన్నారు.



ఖైదీలు సత్ప్రవర్తన కలిగుండాలి

ప్రజాశక్తి-కావలి: ఖైదీలు నేర ప్రవృత్తి దూరంగా సత్ ప్రవర్తన కలిగి ఉండాలని అడిషనల్ ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ విక్రమ సింహ పిలుపు నిచ్చారు. శనివారం కావలి మండల న్యాయ సేవా అధికార సంస్థ (లోక్ అదాలత్) ఆధ్వర్యంలో కావలి సబ్ జైల్లో ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన ఖైదీల కేసుల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందించనున్నట్లు వెల్లడించారు. వారికి అందిస్తున్న మెనూ వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఇందులోభాగంగా లోక్ అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి మాట్లాడుతూ ఖైదీలు వ్యసనాలకు, నేరాలకు దూరంగా జీవించాలని కోరారు. కార్యక్రమంలో జైలు సూపరిం టెండెంట్ చిన్న సుబ్బయ్య, లోక్ అదాలత్ సిబ్బంది, జైలు సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మేజిస్ట్రేట్

సమస్యలను పరిష్కరించాలని బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-కావలి.: మున్సిపల్ పారి శుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) ఆధ్వర్యం లో మున్సిపల్ కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కావలి అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేశారు.మున్సిపల్ కార్మికులకు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కారుణ్య మరణాలను అమలు చేయాలని, మరణించిన, రిటైర్డ్ అయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలని, డైలీ వేజ్ లో పనిచేస్తున్న కార్మికులను అవుట్సోర్సింగ్ లోతీసుకోవాలని థర్డ్ పార్టీ వ్యవస్థను రద్దు చేయాలని, ఐఆర్ పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించాలని లేకుంటే నవంబర్ 3న సమ్మె జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్ర మానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లె అంకయ్య, కార్యదర్శి టి వెంకటేష్, నాయకులు వై రవి,పి శ్రీను, సిపిఐ నాయకులు దమ్ము దుర్గాబాబు, ఎం.వెంకటేశ్వర్లు, చేవూరు కొండయ్య, గుంజి శ్రీను, రాజేష్, వినోద్ పాల్గొన్నారు.


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెన్నా పోర్లుకట్ట పటిష్టతకు కృషి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: పెన్నా పొర్లుకట్ట పటిష్టతకు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఇందుకూరుపేట మండలంలోని కుడితిపాలెం, ముదివర్తిపాలెం పెన్న పొర్లుకట్లను స్థానిక టిడిపి నేతలు కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో గ్రామస్తులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్నా పొర్లుకట్ట పటిష్టతకు మరమ్మతులు చేపడుతున్నామన్నారు. మరమ్మతులకు నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద ఉధృతిని పర్యవేక్షిస్తూ ఎవరికి నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతంలోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేయాలన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దన్నారు. రాబోవు తుపానుని అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నబోయిన చెంచు కిషోర్ బాబు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ

రోడ్డు వేయించండి సారూ..

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు పంచాయతీ కప్పరాల తిప్ప గ్రామంలో సిమెంటు రోడ్డు ను వేస్తామని కప్పరాల తిప్ప జాతీయ రహదారి మెయిన్ రోడ్డు నుండి డేవిడ్ పాల్ ఇంటి వరకు ఉన్న మట్టి రోడ్డును అడుగు లోతున మట్టిని పంచాయతీ వారు ఆరు నెలల క్రితం తీసివేశారని గ్రామస్తులు తెలిపారు. తీసివేసిన మట్టి రోడ్డులో ఆటోలు, ద్విచక్ర వాహనాలు, వాహనదారులు పాదచారులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు నడవడానికి ఇబ్బందికరంగా మారిందని, మా రోడ్డుని మాకు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.పంచాయతీ అధికారులు స్పందించకపోవడం చాలా బాధగా ఉందని, గ్రామస్తులు వాపోతున్నారు. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చొరవ తీసుకొని మాకు సిమెంటు రోడ్డును వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అనుమతుల్లేని బస్సులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేని బస్సుల పై అధికారులు చర్యలు తీసుకోవాలని, న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య కోరారు. నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా సమీపంలో జరిగిన ఘోర ప్రమాదంలో ప్రయాణికులు సజీవ దహనమవడం అత్యంత బాధాకరమని తెలిపారు. పలు ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా, ప్రయాణికులు నుంచి అధిక రేట్లు వసూలు చేస్తున్నారని విమర్శలు ఉన్నాయని తెలిపారు. అటువంటి యాజమాన్యాలను అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. కండిషన్లు లేని ప్రైవేటు వాహనాల పై తనిఖీలు చేపట్టి, ముమ్మందు బస్సు ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కోవూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తుపాన్ హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో కోవూరు నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన అప్రమత్తంగా ఉండాలని కోవూరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి జిల్లా పరిషత్ సీఈఓ మోహన్రావు అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన కోవూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఐదు మండలాల అధికారులు ప్రత్యేకంగా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా తీర ప్రాంత గ్రామాలైన ఇందుకూరుపేట, విడవలూరు, కోవూరు మండలాలకు సంబంధించిన మండలస్థాయి అధికారులు తుపాన్ హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో పునరావాస కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసులు ఉన్నారు.

బస్సు ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-వింజమూరు: కర్నూలు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో సజీవ దహనం అయినటువంటి గోళ్ల రమేష్ కుటుంబానికి ఓ ట్రస్ట్ సభ్యులు అండగా నిలబడ్డారు. అందులో భాగంగానే వారి ట్రస్ట్ తరపున లక్ష రూపాయల నగదును ట్రస్టు సభ్యుల ద్వారా వింజమూరు మండలం గొల్లవారి పల్లి గ్రామానికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఈ మరణ వార్త అందరి హృదయాలను కదిలించిందని ఇలాంటి దురదృష్ట సంఘటన ఏ కుటుంబానికి రాకూడదని వారు దేవుని ప్రార్థించారు. వాళ్ల కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీలిచ్చారు. కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ నర్సారెడ్డి, ట్రస్ట్ సభ్యులు గడ్డం ప్రసాద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సిపిఎం సానుభూతిపరుడు లక్ష్మయ్య మృతి

ప్రజాశక్తి-నెల్లూరు: నెల్లూరు రూరల్ మండలం, పొట్టే పాలెం గ్రామంలో సిపిఎం సానుభూతిపరుడు మత్స్య కార్మిక సంఘం మాజీ నాయకులు నోసిన లక్ష్మయ్య (78) అనారోగ్యంతో మృతిచెందారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పొట్టే పాలెం సిపిఎం శాఖ ఆధ్వర్యంలో సిపిఎం సీనియర్ నాయకులు పొట్టి పాలెం చంద్రమౌళి, జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కమిటీ నాయకులు ముత్యాల నాగయ్య, ఎడవల్లి రమణయ్య, భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




పోస్టర్ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉద్యమ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి
రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తప్పుడు విధానం,మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో అక్టోబర్ 28 తేదీన నిర్వహిం చబోవు " వైసిపి ప్రజా ఉద్యమం "కార్యక్రమానికి సంబంధించి కావలి మాజీ శాసనసభ్యులు మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిఆదేశాల మేరకు, కావలి వైసీపీ కార్యాలయంలో పోస్టర్లను వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యం లో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలోవైసిపి నాయకులు కనమర్లపూడి నారాయణ, గంధం ప్రసన్నాంజ నేయులు, పందిటి కామరాజు, నెల్లూరు వెంక టేశ్వర్లు రెడ్డి, షాహుల్ హమీద్, కలికి శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో అన్నదానం

ప్రజాశక్తి-ఉదయగిరి
కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు చింతన బోయిన బయన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పాత బస్టాండ్ సెంటర్ లో నాగుల చవితి పండుగ సందర్భంగా అన్నదానం ను శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఏర్పాటు చేశారని తెలిపారు.

1న చలో హైదరాబాద్

ప్రజాశక్తి-వింజమూరు
భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్పై జరిగిన అనాగరిక దాడిని ఖండిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నవం బర్ 1న చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీనీ విజయ వంతం చేయాలని జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు పి అంబేద్కర్ పిలుపునిచ్చారు. ఈ దేశంలో అణిచివేత దాడుల కు వ్యతిరేకంగా మన జాతుల అస్తిత్వాన్ని ఉనికిని ఆత్మగౌరాన్ని నిలబెట్టుకునే విధంగా దేశవ్యాప్తంగా దాడులు చే సే వ్యక్తులకు భయం పుట్టేలా మన వర్గాలలో ఆత్మ సైర్యాని నింపే ఆత్మగౌరాలైన విజయవంతం చేయాలని కోరారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సాంకేతిక అంశాలపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు: ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులు కంప్యూటర్లో వస్తున్న సాంకేతిక అంశాలపై మరింత అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీధర్రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం కోవూరులోని పిఆర్ఎన్ బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఒకేషనల్, ఇండస్ట్రియలిస్టో భాగంగా స్థానిక వెంకటేశ్వరపురం వద్ద నుంచి పాలిటెక్నిక్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్లను పరిశీలించి వారు ఇచ్చిన పలు సూచనలను తీసుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కంప్యూటర్లో వస్తున్న నూతన అంశాలను ప్రతి ఒక్కరూ ఆకళింపు చేసుకుని ఇన్స్ట్రక్టర్లు చెప్పే విషయాలను అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనీ శ్రావణి, ఫిజికల్ డైరెక్టర్లు సులోచన, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న దృశ్యం

ఆర్యవైశ్య జర్నలిస్టులకు అవార్డులు

ప్రజాశక్తి-కావలి.: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ విజయవాడ కార్యాలయంలో శనివారం రాష్ట్రంలో ఉన్న ఆర్యవైశ్య జర్నలిస్ట్ లందరిని సత్కరించారు. అందులో భాగంగా కావలి సీనియర్ జర్నలిస్ట్ డా.పాదర్తి నాగరాజుని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్ర మంలో శ్రీవాసవి ఇంటర్నేషనల్ క్లబ్ అధ్యక్షులు ఎరుకుల్ల రామకృష్ణ, వాసవి ఇంటర్నేషనల్ కార్యక్రమాల చైర్మన్ డాక్టర్ సి.ఎస్.కుమార్, శిద్దా సూర్య ప్రకాష్ రావు, మారంరోజా రాణి, అన్నం సాయి సునీత తదితరులు శాలువా కప్పి, షీల్డ్ ఇచ్చి, ప్రోత్సాహంగా నగదు బహుమతి అందజేశారు. ఆర్యవైశ్య జర్నలిస్టులను ప్రత్యేకంగా సన్మానించిన ఈకార్యక్రమంలో విజయవాడ నగరంలోని పాయక రావుపేట ప్రాంతంలోని వాసవి ఇంటర్నే షనల్ క్లబ్బుల కార్యాల యంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది.

ఘనంగా నాగుల చవితి వేడుకలు

ప్రజాశక్తి-వింజమూరు: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి పుట్టల వద్దకు వెళ్లి పోతు అలంకరించి పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో మహిళా ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.
ప్రజాశక్తి-ఉదయగిరి: నాగల చవితి పండుగ సందర్భంగా కుర్రపల్లి గ్రామ సమీపంలోని కాశినాయన ఆశ్రమలోగల నాగుల పుట్టకు భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఎక్కువ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

పాలకవర్గానికి అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి: గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ పాములూరు సామ్రా జ్యం, ఉప సర్పంచ్ షేక్ ముత్తూజా హుస్సేన్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో హుస్సేన్ కుంట నీటి రాకపోకలు కాలనీ శుభ్రం చేశారు.దీంతో పాలకవర్గానికి, సిబ్బందికి, స్థానికులు అభినందనలు తెలిపారు.
జెసిబి సహాయంతో కాలువను తవ్వి దారి చేసి నీళ్ల పోవుటకు వీలు కల్పించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తా చెదారం శుభ్రపరిచి బ్లీచింగ్ చెల్లించడంపై స్థానిక ప్రజలు పంచాయతీ పాలక వర్గానికి సిబ్బందికి అభినందనలు తెలిపారు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore.
O.S.No. 268 / 2024

Bank of Baroda, Formerly **Vijaya Bank,** Brindavanam, Nellore.
Represented by its **Chief Manager** - Plaintiff
Vs
Arava Amulu - Defendant

Notice to Defendant

Arava Amulu,
W/o **Subramanyam,**
resident of D.No.25-5-1910, 8th Street,
Sanjay Gandhi Nagar, Nellore,
SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే14-11-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, B.A., B.L.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The Principal District Judge : Nellore
T.O.P.No. 403 / 2025

1. Govula Seshu Reddy
and 2 others - Petitioners
Vs
1. Suluru Chamundeswari
and 2 others - Respondents

Notice to 2nd Respondent

Doneparthi Ekambareswari Kamakshi,
W/o **Raja Rao,**
resident of 15-428, 1st Cross Road,
Venkatramapuram, Nellore City,
SPSR Nellore District.

పై నెంబరున పిటిషనరు పై తెలిపిన కోర్టులో ట్రాన్స్ఫర్ ఓ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ట్రాన్స్ఫర్ ఓ.పి.లో మీకు నోటీసు నిమిత్తం **తే12-11-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.ఉమామహేశ్వర్, B.Com., B.L.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of the I Addl. Senior Civil Judge : Nellore
I.P.No. 70 / 2025

N.Sandhya - Petitioner / Debtor
Vs
1. Manchiganti Sudhakar
2. Konjeti Hanumanth Rao
3. Pabbathi Tirumala Rao
4. S.V. Narasimhamurthy
5. N.Y.Koteswara Rao
6. Bandaru Venugopal
7. Union Bank of India,
Rep. by **Bank Manager,** 6th Gandhi Bazar, Basavanna Gudi Branch, Bangalore-560004.
- Respondents / Creditors

జనరల్ నోటీసు
పై నెంబరున పిటిషనరు తనని ఇన్సాల్వెంట్గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో డెటార్ I.P.No. 70/2025 ను దాఖలు చేసియున్నందున, సదరు డెటార్ ఐ.పి.పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే12-12-2025ది**న ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

వై.వెంకట శేషయ్య, బి.ఎస్సి., బి.ఎల్.,
వై.హరిహరనాథ్ బాబు, బి.ఎ.ఎల్., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In The Court of the I Addl. Senior Civil Judge : Nellore
I.P.No. 68 / 2025

Guduru Sudhakar - Petitioner / Debtor
Vs
1. N.Y.Koteswara Rao
2. Pesala Jagadeesh Kumar
3. Param Srinivasulu Reddy
4. Sarabu Subbarayudu
5. A.Balakrishna
6. Malli Konda Reddy
7. Y.Venkata Subbaiah
8. B.Veera Reddy
9. Chintagunta Rajasekhar Reddy
10. Juturu Sumanth
11. Jariphotu Ramachandraiah
12. Sivaji
13. Sanampudi Chinnaiah
14. Janardhan - Respondents / Creditors

జనరల్ నోటీసు
పై నెంబరున పిటిషనరు తనని ఇన్సాల్వెంట్గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో డెటార్ I.P.No. 68/2025 ను దాఖలు చేసియున్నందున, సదరు డెటార్ ఐ.పి.పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే18-12-2025ది**న ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

వై.వెంకట శేషయ్య, బి.ఎస్సి., బి.ఎల్.,
వై.హరిహరనాథ్ బాబు, బి.ఎ.ఎల్., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In The Court of The 1st Addl. Senior Civil Judge : Nellore.
I.P.No. 72 / 2025

Kolluru Srinivasulu - Petitoner
Vs
1.Koduru Padmalatha Chowdary,
2. Konanki Bhaskar Rao,
3. Gurram Eswar,
4. Parchuru Nageswara Rao,
5. Ulava Narasimha Naidu,
6. Tallapaka Bhagyamma,
7. Tallapaka Venkata Subbaiah,
8. Kuchi Raghavulu Naidu,
9. Medarametla Padmamma,
10.Medarametla Ramya,
11.Patibandla Padmamma,
12.Kolla Lakshmaiah,
13.Veluru Kondaiah Naidu,
14.B. Narayana,
15. Mullamuri Venkateswarlu,
16. Vattigunta Jyothi,
17.Danala China Narasimhulu,
18.Danala Kondaiah,
19. Rachagarla Sankaraiah,
20.Penagaluru Subbarayudu,
21.Kamma venkateswarlu,
22. Puvvadi Ramanaiah,
23.Seelam Rama Naidu,
24.Vadlamudi Rathnamma,
25.Ganapaneni Subba Rao,
26. Puvvadi Subba Rao,
27.Kolla Srinivasulu,
28. Varapalli Seshamma,
29.Ituka Seshamma,
30.Vanjuvaka Vimala,
31.Pathipati Krishnaveni,
32. Ratakonda Sudhakar,
33.Aita Govardhanamma,
34.Gangavarapu Subbarayudu,
35.Chandra Nageswara Rao,
36.Vinjamuri Subba Naidu,
37.Patibandla Venugopal,
38.Kuchi Rajeswari,
39.Kakarla Haribabu,
40. Mandalapu Divya,
41. Devineni Venkateswarlu,
42. Kolli Balanagulu,
43.Isanaka Prapulla Kumar Reddy,
44.Chundi Venkateswarlu Reddy,
45.Sangana Venkata Ramanaiah,
46.Samudrala Sesha Sai,
47.Kuchi Hemalatha,
48. Kancharla Venugopal,
49.Peramduru Ghnana Prasuna,
50.Peramduru Aparna,
51.Kanumuru Sujathamma,
52.Jakkampudi Sumathi,
53.Jakkampudi Prabhakar Naidu,
54.Jakkampudi Dayakar Naidu,
55.Ulava Gopal,
56. Pamidi Pushpa,
57. Dasari Venkateswarlu,
58.Jamjuri Govardhan,
59.Panabakula Vasantha,
60.Mandava Nageswara Rao,
61.U. Aravinda Reddy,
62.Kamineni Raja,
63.Nalagatla Sreenivasulu,
64.Meram Sreenivasulu,
65.Y, Venkateswarlu,
66.Gude. Sridhar,
67.A V Ramesh Babu,
68.Koppala Harshavardhan,
69.Alluru Ramanaiah,
70. Kancharla Srinivasulu,
71.Garikapati Venkata Kondaiah,
72.Gangavaram Manasa,
73.Puvvadi Jyosna,
74.Mullamuri Vamsidhar,
75.Pacha Yogitha,
76.Valleti Lakshmi Narayana,
77.Pacha Peraiah,
78. Varapalli Srinivasulu,
79. Neelia Mallikharjuna Yadav,
80.Puvvadi Obul Naidu,
81.Malli Masthanaiah,
82.Gundapaneni Pedababu,
83.Kolla Poojitha,
84. Kamineni Bujjaiah,
85.Kunam Indiramma,
86.Shaik Amil,
87.Pitti Krishna murthy,
88.Tangaturi Sudhakar,
89.Malepati Usharani,
90.Karnam Subrahmanyam,
91.Karavula Prabhakar,
92.Yenugu Narayana Rao,
93. Munaga Sravani,
94.Amara Shobha,
95.Thota Sreenivasulu, 96.Shaik Amanulla,
97. Gangala Ramesh,
98.Kotyda Raja Ra
99.Mandati Sreenivasulu,
100.Damala Venkateswarlu,
101. Kalicheti Maheswara Reddy
102. Anda Radha Kumari,
103.Pachari Leela V Rajasekhar,
104. Mannem Nageswara Rao,
105. Maddineni Narayana,
106. Kalichappudu Sreenivasulu,
107. Peneti Chandra Mohan,
108. Guvvala Rathna Kumar,
109. Damineni Bujjaiah Naidu,
110. Naidu, Venkateswarlu,
111. Kurapati Venkateswarlu,
112. Mandalapu Divya,
113. Kolla Ramaiah,
114. K. Vijaya Lakshmi,
115. Pacha Srinivasulu,
116. Chandu Kamalakar Velisetty,
117. Marripati Venkata Seshaiah,
118.Sathya,
119. Pacha Shobha,
120. Talapaneni Ramesh - Respondents

జనరల్ నోటీసు
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషనరు అయిన **Kolluru Srinivasulu** దివాలా తీసినందున ఇన్సాల్వెంట్గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో **I.P.No.72 / 2025** ను పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు I.P. పిటిషన్ లో ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది:31-12-2025**న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసింది యావన్మందికి తెలియజేయడమైనది.

పువ్వాడి శంకరయ్య, బి.కాం., బి.ఎల్.,
పిటిషనర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.